# అభివృద్ధిలో సనత్‌నగర్ టాప్

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్


బీఆర్ఎస్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం, ప్రతిజ్ఞ చేసిన హమాలిబస్తీ వాసులు

బన్సీలాల్‌పేట్, నవంబర్ 26 : సనత్‌నగర్‌ను అభివృద్ధిలో ప్రథమస్థానంలో నిలిపామని, అందుకే బీఆర్ఎస్‌కు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరుతున్నామని బీఆర్ఎస్ సనత్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పద్మారావునగర్‌లోని పద్మనాభ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్, బాపూజీనగర్, సవరాల బస్తీల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పద్మారావునగర్ ఇన్‌చార్జి జీ.పవన్ కుమార్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, కార్యదర్శి మహేందర్, నాయకులు ఏసూరి మహేశ్, అనిత, రాజేశ్ గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటరమణ, సురేశ్, పద్మారావునగర్ వెల్ఫేర్ అసోసియేశన్ అధ్యక్షుడు ఎం.బాల్‌రెడ్డి, కార్యదర్శి చక్రధర్ యాదవ్, అపార్ట్‌మెంట్ నాయకులు పాల్గొన్నారు.

### శీనన్న.. మేమంతా మీ వెంటే..

అన్నా అంటే నేనున్నా అనే సహృదయ నాయకుడు శీనన్నకే తామంతా మద్దతుగా ఉంటామని, స్వచ్ఛందంగా తాము కారు గుర్తుకే ఓటేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని పద్మారావునగర్‌లోని హమాలిబస్తీ వాసులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. అంబేద్కర్ మెమోరియల్ సంఘం అధ్యక్షుడు ఎన్.సుభాశ్ అధ్యక్షుతన ఆదివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. బస్తీలోని 300 కుటుంబాలన్ని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఏసూరి మహేశ్, మహేందర్, అంబులెన్స్ సురేశ్, బస్తీ నాయకులు యాదగిరి, శ్యామ్, బస్వరాజ్, రాందాస్, సత్యనారాయణ, కుశాల్, రాజు, ఎల్లయ్య, సాయిరాజ్, దుర్గ, కౌసల్య, భాగ్యలక్ష్మి, గీతాంజలి, సాయిరామ్, సంపత్, ధర్మరాజ్, వెంకటేశ్, మల్లేశ్, అర్జున్, కేశవ్‌లు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్‌లో గులాబీకి తిరుగులేదు

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- కంటోన్మెంట్ ఐదవ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి జి.లాస్యనందిత, మంత్రి తలసాని ఎన్నికల ప్రచారం


ఐదవ వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, అభ్యర్థి జి.లాస్యనందిత, తదితరులు

మారేడ్‌పల్లి, నవంబర్ 26: సంక్షేమ ప్రభుత్వాన్నే ప్రజలందరూ కోరుకుంటున్నారని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. కంటోన్మెంట్ ఐదవ వార్డులోని వాల్మికినగర్, గాంధీ గార్డెన్, దుర్గయ్య గార్డెన్, సంజీవయ్య వీకర్ సెక్షన్, సెకండ్ లక్ష్మీనగర్ తదితర ప్రాంతాల్లో ఆదివారం బీఆర్ఎస్ అభ్యర్థి జి.లాస్యనందితకు మద్దతుగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నగేశ్, ఎంఎన్. శ్రీనివాస్, కట్టెల శ్రీనివాస్ యాదవ్‌లు కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి తలసాని ఓటర్లను అభ్యర్థించారు. బీఆర్ఎస్ అభ్యర్థి జి.లాస్యనందితకు, మంత్రి తలసానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. మంగళహారతులు, డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ...అన్ని వర్గాల ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ వైపు ఉన్నారన్నారు. గతంలో కంటోన్మెంట్‌లో నీటి సమస్య తీవ్రంగా ఉండేదని, దివంగత ఎమ్మెల్యే జి.సాయన్న చొరవతో నీటి సమస్యను సీఎం కేసీఆర్ పరిష్కరించారని తెలిపారు. దివంగత ఎమ్మెల్యే జి.సాయన్న కుమార్తె, బీఆర్ఎస్ అభ్యర్థి జి. లాస్యనందితకు భారీ మెజార్టీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పాదయాత్రలో వాల్మీకి సమాజ్ ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీకి స్వచ్ఛందంగా మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పెద్దాల నర్సింహ, కిరణ్, పెంటా శ్రీహరి, ముప్పిడి గోపాల్, తేలుకుంట సతీశ్ గుప్తా, అరుణ్‌జ్యోతి, భాస్కర్, నారాయణ, రేపాల వెంకటేశ్వర్లు, వికాస్ మంచ్ ప్రతినిధులు సంకి రవీందర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి జి.లాస్యనందితకు ఐదవ వార్డులోని ఓల్డ్ వాసవి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తమ పూర్తి మద్దతు ప్రకటించారు. సుబ్రహ్మణ్య స్వామి ఆలయం పాలక మండలి సభ్యుడు చొల్లేటి రమేశ్ ఆధ్వర్యంలో కాలని వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ముర్కి చంద్రకాంత్, రావికంటి శ్రీనివాస్, కరుమూరి రాధకృష్ణ, ఉప్పలంచి శ్రీనివాస్‌లు బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపారు.



## నేడు కేటీఆర్ రోడ్ షో

ముషీరాబాద్/అంబర్‌పేట, నవంబర్ 26 : శాసన సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సోమవారం ముషీరాబాద్ నియోజకవర్గంలో రోడ్‌షో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గం ఎన్నికల ప్రచార కార్యదర్శులు వి.సుధాకర్‌గుప్త, ముచ్చకుర్తి ప్రభాకర్, వివేక్ ఒక ప్రకటనలో తెలిపారు. ముషీరాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ముఠా గోపాల్‌కు మద్దతుగా రోడ్ షో నిర్వహించి, కార్నర్ మీటింగ్‌లలో ప్రసంగించనున్నట్లు పేర్కొన్నారు. సోమవారం రాంనగర్‌లో రోడ్ షో నిర్వహించి ప్రజలనుద్దేశించి మాట్లాడుతారని తెలిపారు. అనంతరం చేపల మార్కెట్ గుండా భోలక్‌పూర్‌కు చేరుకొని సుప్రీం హోటల్ జంక్షన్‌లో రోడ్‌షో అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారన్నారు. ఈ రోడ్‌షోకు పెద్దఎత్తున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

### అంబర్‌పేటలో

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అంబర్‌పేట నియోజకవర్గంలో రోడ్ షో నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు అంబర్‌పేట డివిజన్ అలీకేఫ్ చౌరస్తా, నల్లకుంట ఫీవర్ దవాఖాన చౌరస్తాలో కేటీఆర్ రోడ్‌షో ఉంటుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై రోడ్ షోను విజయవంతం చేయాలని కోరారు.

# మరోసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించండి

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్


చింతల్ డివిజన్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీశంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్ తదితరులు

దుండిగల్, నవంబర్ 26 : బీఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపించుకుని రాష్ట్ర ప్రజల భవిష్యత్‌ను మరింత ఉజ్వలంగా తీర్చిదిద్దుకుందామని ప్రభుత్వ విప్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి శంభీపూర్‌రాజు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని మారుతీనగర్, వినాయకనగర్, గాజులరామారం సర్కిల్ పరిధి, జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దూంనగర్, బీరప్పనగర్, జగద్గిరినగర్, మైసమ్మనగర్, షిర్డీహిల్స్, రాజీవ్‌గృహకల్ప శ్రీనివాస్‌నగర్‌తో పాటు చింతల్ డివిజన్ పరిధిలోని చంద్రానగర్, భగత్‌సింగ్‌నగర్, స్టార్‌లైట్ అపార్ట్‌మెంట్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గడిచిన తొమ్మిదిన్నర ఏండ్ల కాలంలో కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలోని వివిధ డివిజన్‌లలోని కాలనీలు, బస్తీల్లో ప్రజలకు మెరుగైన వసతులు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్‌ల కార్పొరేటర్లు విజయశేఖర్‌గౌడ్, కొలుకుల జగన్, మహ్మద్‌రషీదారఫీతో పాటు పెద్దసంఖ్యలో నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# కొత్త ఓటర్ల మద్దతు బీఆర్ఎస్‌కే..

జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి


ఎమ్మెల్యే కాలనీలో కొత్తగా ఓటు హక్కు పొందిన యువతిని కలిసి ప్రచారం చేస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, దానం నాగేందర్

బంజారాహిల్స్, నవంబర్ 26: హైదరాబాద్ నగరంలో కనిపిస్తున్న అభివృద్ధితోపాటు పెరిగిన ఉద్యోగ అవకాశాలను గమనించి యువ ఓటర్లు బీఆర్ఎస్‌కు ఓటేయాలని నిర్ణయించుకున్నారని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్‌తో కలిసి ఆదివారం బంజారాహిల్స్ రోడ్ నం.12లోని ఎమ్మెల్యే కాలనీవాసులతో సమావేశమైన మేయర్ మరోసారి బీఆర్ఎస్‌కు ఓటేసి హైదరాబాద్‌లో కొనసాగుతున్న అభివృద్ధిని కొనసాగించాలని కోరారు. కాలనీవాసులు ఓటింగ్‌కు రారు అనే అపోహను దూరం చేయాలని, ప్రతి ఒక్కరూ బయటకు వచ్చి ఓటింగ్‌లో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా కొత్తగా ఓటు హక్కు వచ్చిన ఓటర్లు మేయర్‌ను కలిసి హైదరాబాద్‌లో అనేక అంతర్జాతీయ సంస్థలను తీసుకురావడంతో అద్భుతమైన ఇన్‌ఫ్రాస్ట్రక్షర్‌ను క్రియేట్ చేసిన బీఆర్ఎస్‌కే ఓటు వేస్తామంటూ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలనీ వాసులు ప్రభావతి, ఉదయ్‌కుమార్‌రెడ్డి, నజీముద్దీన్, సత్తిరెడ్డి, ఉపేందర్, మోహన్, సుబోద్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

# రజకుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

ఉప్పల్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తదితరులు

చర్లపల్లి, నవంబర్ 26 : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రజకుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేశారని ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ రజక సంక్షేమ సంఘం అధ్యక్షుడు చల్లా వెంకటేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు ధన్‌పాల్‌రెడ్డి, గొల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి శిరీషాసోమశేఖర్‌రెడ్డిలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రజక సంక్షేమ సంఘం ప్రతినిధులు బండారి లక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటించి తీర్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేశారని, రజకులకు ఉచిత విద్యుత్ అందించడంతోపాటు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు రుణాలు అందించారని ఆయన గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, ఉప్పల్‌ను అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ వేలాది నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టారని, ఉప్పల్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లా వీరేశం, బాల్‌రాజు, శ్రీనివాస్, నరేందర్, వెంకటరమణ, రజక సంఘం యూత్ నాయకులు వీరేందర్, కనకరాజులతోపాటు పెద్ద సంఖ్యలో రజక సంఘం ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.